క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన చింతాడ



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న చింతాడ సూర్యనారాయణ

కొత్తూరు: ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ రీజనల్ ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డిని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సామాజిక సాధికారత బస్సు యాత్రకు వైవీ సుబ్బారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వైవీ సుబ్బారెడ్డికి చింతాడ వివరించారు.

ఆన్‌లైన్‌లో డేటా నమోదు



అవగాహన కల్పిస్తున్న ఏరియా కో ఆర్డినేటర్ రవికుమార్

ఆమదాలవలస రూరల్: స్వయంశక్తి సంఘాల్లో ఉన్న సభ్యులందరి పూర్తి వివరాలు ఆధార్ కార్డు ప్రకారం లోకోస్ యాప్ ద్వారా నమోదు చేయాలని ఏరియా కో ఆర్డినేటర్ పి.రవికుమార్ అన్నారు. మండలంలోని దూసి గ్రామంలో జరుగుతున్న ఆన్‌లైన్ నమోదు డేటాను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వీఓఏ కచ్చితంగా సభ్యుల వివరాల నమోదును సకాలంలో పూర్తిచేయాలన్నారు. సంఘాల్లో పొదుపు చేసుకున్న సొంత నిధుల నుంచి సభ్యురాలు అవసరం మేరకు అప్పులు ఇస్తూ తిరిగి వసూలు చేసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏపీఎం కూర్మారావు, క్లస్టర్ కో ఆర్డినేటర్ చంద్రరావు, వీఓఏ సునీత పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌పై సామాజిక తనిఖీలు



ఎల్.ఎన్.పేట: ఈ-క్రాప్ జాబితా ప్రదర్శిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు తమ వివరాలను రైతు భరోసా కేంద్రాల వద్ద సరిచూసుకోవాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహన్‌రావు అన్నారు. మండలంలో ఉన్న 19 రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-క్రాప్ వివరాలను నోటీసు బోర్డుల్లో గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-క్రాప్ పంట నమోదు చేసిన జాబితాను సామాజిక తనిఖీ కోసం గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతీ ఆర్‌బీకే వద్ద ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ-క్రాప్‌లో రైతులు వివరాలు తప్పుగా నమోదు అయినా, పంట వివరాలు, ఇతర వివరాలు క్షుణ్ణంగా పరిశీలన చేసుకుని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే గ్రీవెన్స్‌లో పెట్టి సరిచేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో పంట అమ్మకాలు చేపట్టడానికి ఈ వివరాలు ఎంతగానో రైతులకు ఉపయోగంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు జాబితాలు సిద్ధం

ఎల్.ఎన్.పేట: ఈ-క్రాప్ నమోదు జాబితాలు రైతు భరోసా కేంద్రాల వద్ద సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి పైడి లతశ్రీ అన్నారు. మండలంలోని బొత్తాడసింగి ఆర్‌బీకే వద్ద గురువారం ఈ-క్రాప్ నమోదు జాబితా ప్రదర్శనగా ఉంచారు. ఆర్‌కేబీల వద్ద జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు పరిశీలించి వారి పేర్లను సరిచూసుకోవాలని ఏఓ అన్నారు. శుక్రవారం నుంచి గ్రామ సభలను నిర్వహించి రైతులకు చదివి వినిపిస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడుఈగల చిన్నారావు, రైతులు పాల్గొన్నారు.

జాబితా సరిచూసుకోవాలి

మెళియాపుట్టి: పంట నమోదు జాబితాలను రైతులు సరిచూసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి దానకర్ణుడు అన్నారు. మండల కేంద్రంలో ఆయన గురువారం మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు జాబితా వివరాలు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు పరిశీలన చేసి, లోటుపాట్లను ఈ నెల 29వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఈ నెల 23వ తేదీ నుంచి కనిపించడం లేదని స్థానిక పోలీసులకు తల్లి గురువారం ఫిర్యాదు చేశారు. మండలంలోని సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన విద్యార్థిని ప్రతీరోజు గ్రామం నుంచి కళాశాలకు వెళ్లివస్తుండేదన్నారు. 23వ తేదీన పాతపట్నంలోని బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పి మధ్యాహ్నం 2.30 గంటలకు బయలుదేరిందని, తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందని, బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ తెలియలేదన్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహమ్మద్ యాసీన్ తెలిపారు.



నరసన్నపేట: ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



జలుమూరు: బస్సు యాత్రకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: స్వాగతం పలికేందుకు మడపాం వద్ద వేచి ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- బస్సు యాత్రలో పాల్గొన్న పార్టీ నేతలకు ఘన స్వాగతం
- మడపాం నుంచి తామరాపల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ



నరసన్నపేట: ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు అభివాదం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

నరసన్నపేట: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనుఏ సామాజిక న్యాయం జరుగుతోందని, అన్ని కులాలకు సమ పాలల్లో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులకు నరసన్నపేట నియోజకవర్గం మడపాం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఘన స్వాగతం పలికారు. పోలాకి జెడ్పీటీసీ, బీసీ సెల్ జోనల్ కమిటీ కన్వీనర్ ధర్మాన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గంలోని ప్రధాన నాయకులు తరలి వచ్చి బస్సు యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారటీ వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ పార్టీలో కూడా ఈ విధంగా సామాజిక న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని కులాలు, మతాలకు ఒకేలా న్యాయం జరుగుతోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షపాత ప్రభుత్వమన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులతో కలిసి మడపాం నుంచి తామరాపల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. బస్సు యాత్ర మడపాం గ్రామం వద్దకు చేరుకున్న వెంటనే పార్టీ శ్రేణులు బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. యాత్రలో పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తదితరులు ఘన స్వాగతం పలికారు. జలుమూరు ఎంపీపీ వాన గోపి, పార్టీ నాయకులు ముద్దాడ బైరాగినాయుడు, కణితి కృష్ణారావు, వరుదు వంశీకృష్ణ, బార్ల వేణుగోపాలరావు, గుప్త, రాజాపు అప్పన్న, లుకలాపు రవి, ధర్మాన జగన్, మొజ్జాడ శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రకు బయలుదేరిన నాయకులు

జలుమూరు: బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీలు, అగ్రకులాల పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎంపీపీ వాన గోపి అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు గురువారం జలుమూరు మండలం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు.



నరసన్నపేట వద్ద బస్సు యాత్రకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు



బస్సు యాత్రలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మదనాపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వానికి విశేష స్పందన

కొత్తూరు: అభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మదనాపురం గ్రామ సచివాలయం పరిధిలోని మదనాపురం, ఆర్‌కేపురం, పాతపాడు, వెంకటాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అందించిన సంక్షేమ పథకాల మొత్తాలను తెలియజేసే కరపత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు, మధ్యవర్తుల సిఫార్సుల మేరకు పథకాలు మంజూరయ్యే పరిస్థితి ఉండేదన్నారు. నేడు గ్రామ వలంటీర్ల ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష, రైతు భరోసాతోపాటు పలు పథకాలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఇంటి వద్దే అందివ్వాలన్న ఆలోచనతో గ్రామాల్లో వైద్య నిపుణులతో ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. వారి పేరిట పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ కొంచాడ వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పంకజదాస్, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, పార్టీ మండల కార్యదర్శి మఠం పూర్ణ, పెద్దకోట సాదుబాబు, వి.సూర్యనారాయణ, వైకుంఠరావు, పి.అశోక్, ఎస్.రాజా, బి.నగేష్, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సహకార సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన స్పీకర్ తమ్మినేని సీతారాం



సహకార సంఘం భవనం పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: రైతన్నల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. కొత్తకోట జంక్షన్ వద్ద రూ.55 లక్షల 55వేల నిధులతో నిర్మించనున్న కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం నూతన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతన్నలకు సహకార సంఘాల సేవలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం శాశ్వత భవనాలు, కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తుందన్నారు. సహకార సంఘాల్లో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుందన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు జి.వి.శివానందమూర్తి, లావేటి అనిల్‌కుమార్, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కావిలాపు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, కొత్తకోట ఎంపీటీసీ సురవరపు సింహాచలం, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, జిల్లా కార్యదర్శి బాన్న రాము, మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, సహకార సంఘం సీఈఓ బి.వి.రామారావు, పార్టీ నేతలు సురవరపు శిమ్మినాయుడు, బద్రి రామారావు, పున్నపురెడ్డి తవిటినాయుడు పాల్గొన్నారు.

వివరాలు నమోదుచేయాలి

హిరమండలం: స్వయం శక్తి సంఘాల సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయాలని డీఆర్‌డీఏ పీడీ డి.విద్యాసాగర్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో సరుబుజ్జిలి, పాతపట్నం క్లస్టర్ పరిధిలో ఉన్న సీసీలు, కంప్యూటర్ ఆపరేటర్లకు యాప్‌పై శిక్షణ ఇచ్చారు. రెండు క్లస్టర్ల పరిధిలో హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి, మందస, కొత్తూరు, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, బూర్జ మండలాల వెలుగు సిబ్బందికి ఈ యాప్‌పై అవగాహన కల్పిస్తామన్నారు.

నీలమణిదుర్గ అమ్మవారి మాలధారణలు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణిదుర్గ అమ్మవారి మాలధారణను భక్తులు గురువారం తెల్లవారు జామున గురుస్వామి నీరంజన్ ఆధ్వర్యంలో వేశారు. స్థానిక ఆల్‌ఆంధ్ర రోడ్డు సమీపంలో ఉన్న ఇందిరమ్మ కాలనీ వద్ద ఉన్న ఆలయ సన్నిధానంలో అమ్మవారి మాలధారణ భక్తులు ఉంటున్నారు. గత పదేళ్లుగా నీలమణిదుర్గ మాలధారణలు వేస్తున్నామని గురుస్వామి నిరంజన్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యా సామగ్రి

సారవకోట: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్‌గాడీ కేంద్రాలకు విద్యా సామగ్రి సరఫరా అయినట్లు సీడీపీఓ హెచ్.కె.కామాక్షి గురువారం తెలిపారు. దీంట్లో 1701 మంది ప్రీ స్కూల్ పిల్లలకు పలకలు, పుస్తకాలతో కూడిన విద్యా సామగ్రి వచ్చిందన్నారు.

ఆర్‌అండ్‌బీ అధికారుల తీరుపై స్పీకర్ ఆగ్రహం

- శిలాఫలకంపై సీఎం జగన్ ఫొటో వేయని అధికారులు
- శంకుస్థాపన చేయకుండా వెనుదిరిగిన స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆర్‌అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో లేకుండా తయారుచేసిన శిలాఫలకం

సరుబుజ్జిలి: ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆర్‌అండ్‌బీ అధికారులపై శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2కోట్ల 20లక్షల ఎస్ఆర్‌పీ నిధులతో సరుబుజ్జిలి జంక్షన్ నుంచి కొమనాపల్లి వరకు అభివృద్ధి చేయనున్న ఆర్‌అండ్‌బీ రహదారి పనులకు స్పీకర్ ఆధ్వర్యంలో సరుబుజ్జిలి జంక్షన్లో గురువారం శంకుస్థాపనకు సిద్ధం చేశారు. ఈ శిలాఫలకంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫొటో లేకపోవడంతో ఆర్‌అండ్‌బీ అధికారులపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా పనిచేస్తే ఎలా అని ప్రశ్నించారు. సీఎం జగన్ ఫొటో ఉంటే తప్ప.. శంకుస్థాపన చేసేదిలేదని అక్కడి నుంచి వెనుదిరిగారు.

గృహ నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- స్పీకర్ తమ్మినేని సీతారాం



హౌసింగ్ అధికారులతో సమీక్షిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: నిర్ణీత గడువులోగా గృహనిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాం సంబంధిత అధికారులకు ఆదేశించారు. మండలంలోని తొగరాం గ్రామంలో స్పీకర్ ఇంటి వద్ద ఆమదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఆమదాలవలస మున్సిపాలిటీకి సంబంధించిన హౌసింగ్ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గాజుల కొల్లువలసలో సుమారు 1,734 ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా పొందూరు, బూర్జ, సరుబుజ్జిలిలో వేసిన లేఅవుట్లలోని, సొంత స్థలాల్లో సుమారు 8,598 ఇళ్లు మంజురయ్యాయని తెలిపారు. నిర్మాణాలు ఏయే దశలో ఉన్నాయో తెలిజేయలని అధికారులను ప్రశ్నించారు. ఇంతవరకు 5,334 ఇళ్లు పూర్తయ్యాయని, 1,440 ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయని దీనికి అధికారులు వివరించారు. మిగతా ఇళ్లు ఎందుకు నిర్మాణం ప్రారంభించలేదని స్పీకర్ ప్రశ్నించారు. వాటికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ ఆఖరి నాటికి ప్రతి లేఅవుట్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు శతశాతం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, ఈఈ అప్పారావు, ఏఈలు హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

28న నీలమణిదుర్గ ఆలయం మూసివేత

పాతపట్నం: మండల కేంద్రంలోని నీలమణిదుర్గ ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా ఈ నెల 28 తేదీ రాత్రి 7 నుంచి 29వ తేదీ ఉదయం 7 గంటల వరకు మూసివేయనున్నామని ఆలయ ఈఓ టి.వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం తెల్లవారు జామున ఆలయంలో సంప్రోక్షణ పూజల అనంతరం తెరుస్తామన్నారు. ఆలయాన్ని శుద్ధి చేసి భక్తులకు దర్శనాల కోసం ఉదయం 7 గంటల తరువాత అనుమతి కల్పిస్తామన్నారు.

•జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు రక్ష

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. పలు పంచాయతీల్లో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పోలాకి: రహిమానుపురంలో వైద్య శిబిరానికి వచ్చిన వృద్ధుడితో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య



కొత్తూరు: సిరుసువాడలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: సిరుసువాడలో పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు



నరసన్నపేట: చోడవరంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సారవకోట: బుడితిలో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు



జలుమూరు: పెద్దదూగాంలో వైద్య పరీక్షల కోసం పేర్లు నమోదు చేసుకుంటున్న గ్రామస్తులు



పాతపట్నం: తీమరలో మందులు అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

గ్రామాల అభివృద్ధికి కృషి

హిరమండలం: గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషిచేయాలని ఈఓపీఆర్డీ ఎస్.వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణాలు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలన్నారు. గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లతో చర్చించి నాడు-నేడు పనులతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ పను ల పురోగతిని మండల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీల్లో తాగు నీటి సమస్య లు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.